నవభూమి
www.navabhoomi.in
హైదరాబాద్
గురువారం
22,మే,2025


# సెమిస్టర్లు వాయిదా వేయాలంటూ విద్యార్థుల ఆందోళన: కేయూలో ఉద్రిక్తత



**హనుమకొండ-నవభూమి :**కాకతీయ యూనివర్సిటీలో పీజీ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు కేయూ పరిపాలనా భవనం ఎదుట ధర్నాకు దిగడంతో ఉద్రిక్తత నెలకొంది. సోమవారం అర్ధరాత్రి వరకు ఆందోళన కొనసాగినప్పటికీ అధికారులు పరీక్షలు వాయిదా వేయకపోవడంతో మంగళవారం ఉదయం నిరసనకు దిగారు. విషయం తెలుసుకున్న కేయూ, హనుమకొండ పోలీసులు అక్కడికి చేరుకుని వారిని సముదాయించే ప్రయత్నం చేసినప్పటికీ వారు వినకపోవడంతో వాగ్వాదం చోటుచేసుకుంది.సిలబస్ పూర్తికాకుండా పరీక్షలు నిర్వహిస్తున్నారని, పోటీ పరీక్షల కోసం ప్రిపేరవుతున్న క్రమంలో పరీక్షలు వాయిదా వేయాలని కోరినప్పటికీ అధికారులు వినిపించుకోవడం లేదని విద్యార్థులు వాపోయారు. యూనివర్సిటీ అధికారులు, పోలీసులకు వ్య తిరేకంగా నినాదాలు చేశారు. ధర్నా చేస్తున్న క్రమంలో తోపులాట జరగగా, విద్యార్థులను లాక్కెళ్లి పోలీస్ వ్యాన్ ఎక్కించి అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.కులం పేరుతో దూషించారని విద్యార్థినుల ఆవేదన పీజీ నాలుగో సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలని సోమవారం ఆందోళన చేస్తున్న క్రమంలో రాత్రి 1 గంటకు తమను లేడీ కానిస్టేబుళ్లు లేకుండా సీఐ రవికుమార్ స్టేషన్‌కు తీసుకుపోయి 3 గంటలకు వరకు ఉంచాదని విద్యార్థినులు అనూష, స్వాతి వాపోయారు. దళిత విద్యార్థినులని తెలుసుకున్న సీఐ 'నాకే ఎదురు తిరుగుతారా.. మీరు మళ్లీ ధర్నా చేస్తే స్టేషన్‌కు తీసుకొచ్చి నానా ఇబ్బందులకు గురిచేస్తాం'.. అంటూ బెదిరించినట్లు తెలిపారు. పోలీసు స్టేషన్‌కు తీసుకురావడమే కాకుండా బలవంతంగా సంతకాలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. తాము ఏమైనా

# కత్తి ఉపేందర్ మాదిగకు దళితరత్న అవార్డు ప్రధానం



**పెన్‌పహాడ్ ప్రతినిధి మే 21( నవభూమి) :**మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామానికి చెందిన కత్తి ఉపేందర్ మాదిగకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని 2025 వ సంవత్సరం మహనీయుల ఉత్సవ కమిటీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ ఇటుక రాజు మాదిగ గారి నాయకత్వంలో బాబు జగ్జీవన్ రావ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆ ఇద్దరు మహనీయుల దృక్పథానికి అంకితమై షెడ్యూల్ కులాల తెగల షెడ్యూల్ అభ్యున్నతి కోసం సూర్యాపేట జిల్లా పెన్పహాడ్ మండలం దూపాడు గ్రామానికి చెందిన టి ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కత్తి ఉపేందర్ మాదిగ గారికి మహనీయుల ఉత్సవాల కమిటీ చైర్మన్ గౌరవ శ్రీ ఇటుక రాజు మాదిగ గారి చేతుల మీదుగా సికింద్రాబాద్ లోని క్లాసికల్ ఫంక్షన్ హాల్ లో దళిత రత్న అవార్డును ప్రధానం చేయడం జరిగింది అవార్డు గ్రహీత కత్తి ఉపేందర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావ్ గార్ల అడుగుజాడల్లో నడుస్తూ అణగారిన ప్రజలకు సేవ చేస్తూ వారి హక్కుల పోరాటంలో ముందు ఉంటానని అణగారిన ప్రజల బాధ్యత నాపై ఈ అవార్డుతో పెరిగిందని నా మాదిగ జాతి పోరాటంలో ముందు ఉంటానని నాకు అవార్డు కోసం నా పేరు ప్రతిపాదించిన ఇటుక రాజు మాదే గారికి కృతజ్ఞతలు ఉద్యమాభివందనలు తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంలో జన్ను కనకరాజు మాదిగ ముంజల విజయ్ మాదిగ మహిళా నాయకురాలు మేరీ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# మంత్రి శ్రీధర్ బాబు..మీ రాక ఎప్పుడు?

## బిజెపి మండల అధ్యక్షుడు పూర్ణచందర్



**మహాముత్తారం మే21:** మహాముత్తారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి గారిపై విమర్శలు చేయడం సరికాదని చెబుతున్నారు కానీ మంత్రి మహాముత్తారం ఎందుకు రావడం లేదో అడుగుతలేరని బిజెపి మండల అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణచందర్ అన్నారు. ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడిచిన మహాముత్తారం మండలంకు మంత్రి శ్రీధర్ బాబు ఎందుకు రావడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. మంత్రి గారి అభివృద్ధి చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నాం అని మా మీద విమర్శలు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సింగాపూర్ రహదారి మీద చర్చకు రమ్మని సవాలు విసిరితే ఎందుకు రాలేదని ప్రశ్నించారు. అంటే మంత్రి గారికి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజల సమస్యల వద్దకు వచ్చే ధైర్యం లేదా అని దుయ్యబట్టారు. మహాముత్తారం మండలంను కేంద్ర ప్రభుత్వం నీతి అయోగ్ కార్యక్రమం ద్వారా పలు అభివృద్ధి పనులు జిల్లా కలెక్టర్ గారి పరిధిలో చేస్తున్నారన్నారు. మరి కాంగ్రెస్ ప్రభుత్వం మండలంకు ఏం అభివృద్ధి చేసిందో చెప్పాలని పూర్ణచందర్ కాంగ్రెస్ పార్టీ నీ విమర్శించారు. కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ ను మండలంకు తీసుకొని వచ్చి నీతి అయోగ్ కార్యక్రమం, అభివృద్ధి పనుల గూర్చి పర్యవేక్షణ చేపించిన ఘనత బిజెపి పార్టీది అన్నారు. మరి స్థానిక ఎమ్మెల్యే గారు ఎందుకు రాలేదు అని ప్రశ్నించారు. ప్రతిపక్షం పార్టీ ప్రశ్నించే హక్కు ఉందన్నారు. అభివృద్ధి చేసే కార్యక్రమం చేయాలి కానీ విమర్శలకు ప్రతి విమర్శలు సమాధానం కాదన్నారు. ఇప్పటికైనా మండల అభివృద్ధి మీద శ్రద్ధ చూపాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముత్యాల రాజు, బీజేపీ నాయకులు వంశీ, నితిన్, గాంధీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి అభివృద్ధే..సమాజాభివృద్ధి

## జిల్లా విద్యాధికారి ఏం రాజేందర్

**మహాముత్తారం మే21 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు ఎస్సిఆర్టి మరియు సమగ్రశిక్ష హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో వృత్యాంతర శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కేంద్రానికి స్థానిక ఎంఈఓ మండల రవీందర్ రెడ్డి కోర్స్ డైరెక్టర్ గా ఉన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా పరిశీలకులు,జిల్లా విద్యాధికారి ముద్దమల్ల రాజేందర్ ఆకస్మాత్తుగా తనిఖీ చేసి సమావేశంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి అభివృద్ధే సమాజ అభివృద్ధని విద్యారంగ అభివృద్ధి కోసం ప్రతి ఉపాధ్యాయుడు పనిచేయాలన్నారు. గతంలో నిర్వహించిన శిక్షణకు భిన్నంగా ఈ శిక్షణ నిర్వహించబడుతుందన్నారు. ఐఎఫ్బి ప్యానెల్ ద్వారా ప్రతి ఉపాధ్యాయుడు రాబోయే రోజులలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్(ఏఐ) ద్వారా విద్య బోధన నిర్వహించే అవకాశం ఉందన్నారు. న్యాస్ 2021 సర్వే ఫలితాలకు అనుగుణంగా విద్యార్థులకు కనీస అభ్యసన సామర్థ్యాలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడే గుణాత్మక విద్యను, కనీస సామర్థ్యాలను పెంపొందించాలని, జీవన నైపుణ్యాలను మెరుగుపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎమ్ఓ లక్ష్మణ్, డిఆర్పి రఘునందన్, మండల రిసోర్స్ పర్సన్స్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# సీతారామ కెనాల్ పెండింగ్ భూసేకరణ వేగవంతం చేయాలి


## కలెక్టర్ జితేష్ వి.పాటిల్



**కొత్తగూడెం మే 21 నవభూమి ప్రతినిధి:** సీతారామ ఎత్తిపోతల పథకం కెనాల్ భూసేకరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం సీతారామ ఎత్తిపోతుల పథకం కెనాల్ భూ సేకరణ పై ఇరిగేషన్, సర్వే అధికారులతో కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీతారామ కెనాల్ నిర్మాణానికి భూసేకరణ కోసం గ్రామసభలు నిర్వహించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా వారం రోజుల్లోగా గ్రామసభలు నిర్వహణ పూర్తి చేయాలన్నారు. కాల్వల ఏర్పాటుతో రైతులకు భూమి విలువ పెరుగుతుందని అవగాహన కల్పించాలన్నారు. ఇరిగేషన్ అధికారులు సర్వేయర్లు సమన్వయంతో భూసేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వేయర్లకు అవసరమైన ఆధునిక యంత్ర పరికరాలు, లాప్టాప్ లు అందజేస్తామన్నారు. భూ సర్వే లో ఆధునిక పద్ధతులను అవలంబించి వేగవంతంగా భూ సర్వే పూర్తి చేయాలన్నారు. భూ సర్వే లో ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఇరిగేషన్ అధికారులు జిల్లావ్యాప్తంగా ఉన్న చెరువులలో పూడిక తీయు విధంగా ప్రణాళికలు చేపట్టాలని ఆదేశించారు. చెరువుల వద్ద మార్కింగ్ ఏర్పాటు చేసి అవసరమైన రైతులకు పొలాల్లో ఉపయోగించుకునేందుకు మట్టిని తీసుకు వెళ్లే విధంగా పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలన్నారు. చెరువులన్నిటిలో పూడిక తీయడం ద్వారా నీటి నిల్వలు పెంచుకోవచ్చుని ఆయన అధికారులకు సూచించారు. అధికారులందరూ దీనిని యుద్ధ ప్రాతిపదికన చేపట్టి అన్ని చెరువుల్లో పూడిక తీత పనులు చేపట్టాలన్నారు.చెరువులు, కాలువల వెంట సుబాబులు, తంగేడు తాటి చెట్లను విస్తృతంగా నాటే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా కాల్వల వెంట పిల్ల కాలువల నిర్మాణం, పరిశుభ్రత పాటించాలని అధికారులను ఆదేశించారు. రానున్న వర్షాకాలంలో ముందు జాగ్రత్త చర్యలో భాగంగా అవసరమైన సాండ్ బ్యాగులు అందుబాటులో ఉండే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు కాశయ్య, సుమ, ఇరిగేషన్ శాఖ ఎస్సీ శ్రీనివాస్ రెడ్డి, ఈ ఈలు అర్జున్ రావు, సురేష్ కుమార్ అశ్వరావుపేట, ఇల్లందు ఈఈ చారి, డిఈ లు, సర్వేయర్లు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టు నిర్మాణంలో మార్పు జరగాలి

- ◆ కొత్తగూడెం నియోజకవర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలి ◆ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- ◆ పాల్వంచ మండలంలో రూ.4.49 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు.






**పాల్వంచ టౌన్ మే 21 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ మండలంలో జిల్లా రైతాంగానికి సాగునీటి కష్టాలు తీర్చేవిధంగా, ఈ ప్రాంత రైతులకు ఈ జిల్లా నీటి వనరు ఉపయోగపడే విధంగా సీతారామ ప్రాజెక్టు, కాల్వల నిర్మాణం జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని కోరారు. బుదవారం మండల పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీలు పరిధిలో 4.49 కోట్ల రూపాయల నిధులతో సీసీ రోడ్లు డ్రైనేజీలు నిర్మాణానికి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ నాటి పాలకులు అనాలోచిత నిర్ణయాలతో గోదావరి జలాలు ఈ జిల్లా ప్రజలకు అందకుండా పోయే ప్రమాదం ఏర్పడిందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు సాగునీటిని అందించాలని ప్రత్యేకంగా కొత్తగూడెం నియోజకవర్గానికి అధిక సాగునీటిని అందించాలని అన్నారు. ఇప్పటికే పలుమార్లు రాష్ట్ర ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి దృష్టికి తీసుకెళ్లామని ఈ జిల్లా రైతులకు నీరు అందించేందుకు కృషి జరుగుతుందని తెలిపారు. పట్టణాలకు దీటుగా గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకుందామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి గల్లీకి రహదారులు డ్రైన్ల నిర్మాణానికి పక్కా ప్రణాళికతో నిధులు వెచ్చిస్తున్నామని, అతి త్వరలోనే చిన్న చిన్న గల్లి రోడ్లను కూడా నిర్మిస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పరచడానికి ప్రతి చిన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నాట్లు తెలిపారు. మండల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యతగా, పదికాలాలపాటు నిలిచివుండేలా చేపట్టాలని అందుకు అధికారులు నిత్యం పర్యవేక్షించాలని, నిర్మాణాల్లో లోపాలు జరిగితే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. తమ ప్రాంతాల్లో జరుగుతున్న నిర్మాణ పనులపై దృష్టిసారించి నాణ్యతతో పనులు జరిగేలా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులదే కాకుండా ప్రజలపై కూడా ఉంటుందన్నారు. వివిధ పథకాలు, గ్రాంట్ల ద్వారా ఇప్పటికే అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, మరికొన్ని పనులకు సంబంధించి నిధుల మంజూరికోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించినట్లు చెప్పారు. నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అధికారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధుల సమిష్టి కృషి, నిర్ణయాలతో నియోజకవర్గంలో సమస్యలన్నీ పరిష్కరించుకుందామని, అభివృద్ధిలో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుకున్నామని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అందుబాటులో ఉంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ తహసిల్దార్ దార ప్రసాద్, ఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డి, పంచాయతీరాజ్ డి ఈ రామకృష్ణ, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, టీడీపీ రాష్ట్ర నాయకులు కనగాల అనంతరాములు, సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, నాయకులు శనగరపు శ్రీనివాసరావు, మన్యం వెంకన్న, మాజీ ఎంపీటీసీ వీర మోహన్ రావు, వైఎస్ గిరి, నిమ్మల రాంబాబు, ఇట్టి వెంకట్రావు, కాంగ్రెస్ నాయకులు ఎర్రంశెట్టి ముత్తయ్య, కొండా వెంకన్న, బాలినేని నాగేశ్వరావు ఉపేందర్, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు వివిధ శాఖల డిఈ లు, ఏఈలు, అధికారులు, స్థానిక ప్రజలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి



**ఖమ్మం నవభూమి మే 21:** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజి శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, నగర కాంగ్రెస్ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి భారత మాజి ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు.అనంతరం మయూరి సెంటర్ నందు గల రాజీవ్ గాంధీ విగ్రహానికి మరియు కాలువ ఒడ్డులోని రాజీవ్ గాంధీ గారి విగ్రహానికి శ్రేణులతో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ దేశానికి సాంకేతికతను తీసుకువచ్చి సమాచార విప్లవ పితామహుడు గా పేరుపొందిన గొప్ప యోధుడు రాజీవ్ గాంధీనేనని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అన్నారు.భారత ఆరవ ప్రధాని రాజీవ్ గాంధీ తన తల్లి మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ మరణాంతరం తన 40 ఏండ్ల వయసులో దేశానికే ప్రధాని అయ్యారని తన పదవీ కాలంలో రాజీవ్ పలు గొప్ప సంస్కరణలకు నాంది పలికారని అవి నేడు ఎంతో ఉపయోగకరమైనవిగా నిరూపితం అవుతున్నాయని అన్నారు. దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో పేదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు.రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఆధునీకరణ, ఉదారీకరణలపై దృష్టి సారించిందనీ కంప్యూటర్లు, టెలికమ్యూనికేషన్లు వంటి రంగాలలో వారు అనేక ముఖ్యమైన సంస్కరణలను ప్రవేశపెట్టారని, రాజీవ్ గాంధీని భారతదేశంలో సమాచార విప్లవ పితామహుడిగా పరిగణిస్తారనీ దేశంలో కంప్యూటరైజేషన్, టెలికమ్యూనికేషన్ విప్లవం యొక్క ఘనత అతనికే చెందుతుందన్నారు. అతను విదేశీ విధానంలో చురుకైన పాత్ర పోషించారని శ్రీలంక, సోవియట్ యూనియన్ తో సంబంధాలను మెరుగుపరచడానికి కృషి చేశారని తెలిపారు. స్థానిక స్వపరిపాలన సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేశారు. రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి యువతకు ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించారని అన్నారు. అదేవిధంగా రాజీవ్ గాంధీ మాటలను గుర్తు చేస్తూ తరతరాల శ్రమ ద్వారా నిర్మితమైన నాగరికత,మనది అని క్షీణించడానికి ఒక్క తరం చాలు, మన సోమరితనం, నిష్క్రియాపర్వం దానికి కారణం కాకూడదని,ప్రజాస్వామ్య విధానంలో దేశాన్ని నిర్మించేందుకు ఓర్పు పట్టుదల ఉండాలని అనేవారని కొనియాడారు.మనం అందరం వారు చూపిన బాటలో నడవడమే మనం వారికిచ్చే ఘన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర,జిల్లా నాయకులు జెర్రిపోతుల అంజనీ కుమార్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,కొత్తా సీతారాములు, సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, యడ్లపల్లి సంతోష్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్, మడూరి ప్రసాద్,చామకూరి వెంకటనారాయణ, గజ్జల లక్ష్మీ వెంకన్న, కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ,జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, మూడుముంతల గంగరాజు యాదవ్,నగర కాంగ్రెస్ నాయకులు నరాల నరేష్, కామా అశోక్, కాళంగి కనకరాజు, బెడద సత్యనారాయణ, బీరెడ్డి రమేష్, కాంపాటివెంకన్న, అవాజ్ గౌస్,గుడిపూడి గోపి, భూక్యా సురేష్ నాయక్, పర్వత శ్రీనివాస్, ఫరీద్ ఖాద్రి,దారమల్ల భాస్కర్, షేక్ పాషా, జాకీర్ హుస్సేన్, యూసఫ్, గోపాలరావు, బండి నాగేశ్వరరావు,యాసబోయిన శ్రీశైలం,బబ్బూరి నరేంద్ర, జగదీష్ ,తిరుమలరావు,పత్తికొండ శ్రీను, వేణు,లక్ష్మీ,సుగుణ, జ్యోతి, రమాదేవి, జ్యోష్ణ, కలిమెల భద్రం, బడేమియా, వీరయ్య గౌడ్,నారాయణ,వాసిం భాయ్,నరసింహారావు, బచ్చలికూరి నాగరాజు, రమణ తదితర నాయకులు పాల్గొన్నారు.





# ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలకు మహబూబాబాద్‌లో కట్టుదిట్టమైన ఏర్పాట్లు



**మహబూబాబాద్ టౌన్, మే 21, నవభూమి ప్రతినిధి:** జిల్లా పరిధిలో మే 22 నుంచి 29 వరకు 14 పరీక్ష కేంద్రాలలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల సందర్భంగా, పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 8:00 గంటల నుంచి సాయంత్రం 6:30 గంటల వరకు సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్-2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలు చేయనున్నట్లు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఐదుగురికి మించి గుంపులు చేరరాదని, సభలు, సమావేశాలు, ర్యాలీలు, మైకులు, డిజేలతో ఊరేగింపులు, ధర్నాలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించరాదని ఎస్పీ స్పష్టం చేశారు. అలాగే, పరీక్ష సమయంలో సమీపంలోని ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు.పరీక్షలు నిర్విఘ్నంగా జరిగేందుకు ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ చర్యలు చేపడుతున్నట్లు ఎస్పీ తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తుతో పాటు, ట్రాఫిక్ ఆటంకాలు తలెత్తకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బందీ చర్యలు చేపడుతున్నారు. పరీక్ష కేంద్రాల పరిసరాలలో పోలీస్ పెట్రోలింగ్ బృందాలను నియమించినట్లు, అవాంఛనీయ సంఘటనల నివారణకు నిఘా ఏర్పాటు చేసి సమాచారం సేకరిస్తున్నట్లు ఎస్పీ వెల్లడించారు.నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన ఎస్పీ, ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని కోరారు.

# అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనాలి

## రాష్ట్ర రైతు సంఘం నేత బంటు వెంకటేశ్వర్లు



**మిర్యాలగూడ నవభూమి మే 21:-** అకాల వర్షం వలన నష్టపోయిన రైతులని ఆదుకోవాలనీ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు కోరారు. మాట్లాడుతూ తెలంగాణలో అనేక చోట్ల ఉరుముల మెరుపులతో ఈదురుగాలులతో అకాల వర్షం రావటం జరిగింది, వర్షం వలన ఆరు కాలం కష్టపడి పండించిన పంటను రైతులు తీసుకొని పోయి ఐకెపి కేంద్రాలలో పోసినారు. ఇప్పటికీ నెలరోజులు కావస్తున్నా కూడా ఐకెపి సెంటర్లలో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు విషయంలో హమాలీలు లేరని, గోనే సంచులు దొరక లేదని, లారీలు లేవని కుంటి సాకుతో అధికారులు నిర్లక్ష్యం చేయటం వలన వర్షాలతో రైతులు పూర్తిస్థాయిలో నష్టపోతున్నారని వారన్నారు. భారీగా వచ్చిన వర్షం వలన రైతులు ధాన్యం వర్షపు నీటిలో కొట్టుక పోయినాయన్నారు. ఐకెపి కేంద్రాల్లో అధికారుల నిర్లక్ష్యం వలన ఐకెపి కేంద్రాల్లో ఉన్న రైతులు పూర్తిగా నష్టపోతున్నారని మరొకవైపు తడిసిన ధాన్యమని క్వింటాల్కు 5 నుంచి 10 కేజీల వరకు తరుగు తీసే ఆలోచన చేస్తున్నారన్నారు. అధికారుల నిర్లక్ష్యం వలన రైతుల నష్టపోవాల్సిన అవసరంలేదని తడిచిన ధాన్యానికి ఎలాంటి తరుగు తీయకుండా కొనుగోలు చేయాలని వారన్నారు. నష్టపోయిన రోజులను అంచనా వేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

## నివాళులర్పించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్ తదితరులు








**మిర్యాలగూడ నవభూమి మే 21:-** భారత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో ఆయన చిత్రపటానికి, రాజీవ్ చౌక్ లోని ఆయన విగ్రహానికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెలికాం రంగంలో విప్లవాత్మక మార్పు తెచ్చిన మహానేత రాజీవ్ గాంధీ అని కొనియాడారు.దేశ సమగ్రత కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని పేర్కొన్నారు.వారి వర్ధంతి రోజును జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవంగా నిర్వహించుకుంటామని ఆయన అన్నారు. ఆ మహానేత వర్ధంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించి వారిని స్మరించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిరుమర్తి కృష్ణయ్య, పగిడి రామలింగయ్య యాదవ్, సయ్యద్ మహబూబ్ అలీ, డి. స్కై ల్యాబ్ నాయక్, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, కె. బసవయ్య గౌడ్, పి. వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఎ. సలీం, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు ఎం.ఎ.ఆరిఫ్, మాజీ సర్పంచ్ మేడ సురేందర్ రెడ్డి మర్రి ఇలియాస్, మాజీ ఎంపీటీసీలు బెజ్జం సాయి, ఇజ్రాయిల్, కౌన్సిలర్స్ ఇంచార్జ్ లు దేశీది శేఖర్ రెడ్డి, ఎండీ. జాని క్రికెటర్, ఎండీ.మోయిజ్, రమేష్ నాయక్, ఎండీ.అల్తాఫ్, జి.జానకిరామ్రెడ్డి, ఐఎన్టియుసి పట్టణ అధ్యక్షుడు చాంద్ పాషా, నారాయణరావు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ అజహరుద్దీన్, మహిళా కాంగ్రెస్ నాయకులు లలిత్, చంద్రకళ, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# మిల్స్‌కాలనీ ఇన్‌స్పెక్టర్ వెంకటరత్నంపై వేటు



**సుబేదారి- నవభూమి :** మిల్స్‌కాలనీ ఇన్‌స్పెక్టర్ జె.వెంకటరత్నంను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్ మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. ఓ భూ వివాదం కేసులో బాధితులను న్యాయం చేయకుండా వారిపైనే తప్పుడు కేసు పెట్టడంతో పాటు చనిపోయిన వ్యక్తి పేరు కూడా కేసులో నమోదు చేసి నిందితులకు సహకరించినట్లు సీపీ విచారణలో తేలడంతో అతడిపై వేటుపడింది. అలాగే ఇటీవల భట్టుపల్లి రోడ్డులో జరిగిన హత్య కేసు లో మహిళా నిందితురాలితో సదరు ఇన్‌స్పెక్టర్ లైంగిక వేధింపులకు పాల్పడినట్లు కూడా విచారణలో తేలింది.ఇవేకాకుండా మిల్స్‌కాలనీ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి వెంకటరత్నం వివాదాస్పద పోలీసు అధికారిగా పేరొందారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఓ మాజీ రౌడీషీటర్‌తో అంటకాగి భూ వివాదాల్లో తలదూర్చి బాధితులను పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధించి సెటిల్‌మెంట్లు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. చివరకు వెంకటరత్నం సస్పెండ్ కావడంతో బాధితులు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. మాజీ రౌడీషీటర్ అండతో తమను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేశాడని.. పాపం పండిందంటూ మిల్స్‌కాలనీ స్టేషన్ పరిధిలో పలువురు బాధితులు చర్చించుకోవడం గమనార్హం.ఎనిమిది నెలల్లో ఇద్దరిపై వేటుపలువురు ఇన్‌స్పెక్టర్ల తీరుతో శాఖాపరమైన చర్యలకు మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్ కేంద్ర బిందువుగా మారింది. విధి నిర్వహణలో అధికార పార్టీ నాయకులకు కొమ్ముకాయడం, నిందితులకు సహకరిస్తూ బాధితులను బెదిరిస్తూ పోలీసు శాఖకే మచ్చ తెచ్చేలా వ్యవహరించారనే ఆరోపణలతో ఎనిమిది నెలల కాలంలో ఇక్కడ పనిచేసిన ఇద్దరు ఇన్‌స్పెక్టర్లపై వేటు పడింది. తాజాగా సస్పెండ్ అయిన వెంకటరత్నం కంటే ఎనిమిది నెలల క్రితం ఇన్‌స్పెక్టర్‌గా ఉన్న మల్లయ్య కూడా మాజీ రౌడీషీటర్ అండతో హద్దులు దాటి ప్రవర్తించిన కారణంగా ఆయనను సస్పెండ్ చేశారు.

## బీసీలకు చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి**




**మిర్యాలగూడ నవభూమి మే 21:-** బీసీలకు చట్టసభలో 50శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ మిర్యాలగూడలో బీసీ యువజన సంఘం సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ జనాభాలో అత్యధికంగా బీసీలున్న చట్టసభలలో బలహీన వర్గాల ప్రాతినిధ్యం పూర్తిగా తగ్గుతూ వస్తుంది అగ్రవర్ణాల ఆధిపత్యం లో బీసీలు ఓటు బ్యాంకుగానే మిగిలిపోతున్నారు. తప్ప చట్టసభల దిశగా బీసీలను రానివ్వకుండా గ్రామస్థాయిలోని బీసీలను అణచి వేస్తున్నారు. కేవలం గ్రామాలలో చిన్నచిన్న పదవులు ఆశ చూపి బీసీలను గ్రామ, మండల స్థాయి వరకు పరిమితం చేస్తూ రాష్ట్ర రాజకీయాలను పూర్తిగా అగ్రవర్ణాలే ఆధిపత్యం చలాయిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో బలహీన వర్గాల జనాభా అత్యధికంగా ఉన్నా అనుకున్న స్థాయిలో బీసీలు చట్ట సభలలోకి అడుగుపెట్టలేకపోతున్నారు. బీసీలకు చట్టసభలలో 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తే బీసీలు ఎక్కువగా ఉన్న నియోజకవర్గాలలో బీసీలకు అవకాశం కల్పిస్తే బీసీల బ్రతుకులు మారే అవకాశం ఉంటుందనీ బీసీలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించి బలహీన వర్గాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకొవాలన్నారు. సమావేశంలో టి.అర్జున్, జయరాజ్, రాపోలు పరమేష్ ,మురళీ, శ్రీనివాస్, వెంకటేష్ పాల్గొన్నారు.

## నిరుపేద ఇంట విద్యా కుసుమం

**టిఆర్జెసీ ఎంట్రన్స్‌లో రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించిన తనీమ్**

**తనీమ్ చదువుకు అన్ని విధాల సహాయం: ఎంపి రఘువీర్**




**మిర్యాలగూడ నవభూమి మే 21:-** నల్లగొండ జిల్లా కేంద్రంకు నిరుపేద తనీమ్ ఆలియా టిజీఆర్జెసీ ఎంట్రన్స్ పరీక్షలో రాష్ట్ర స్దాయిలో 558 స్దానంలో నిలిచింది. పట్టణంలోని రెహ్మాత్ నగర్ కు పాన్ షాప్ నిర్వహించే ఎండీ.అష్రఫ్ కూతురు ఆలియా గొల్లగూడ జిల్లా పరిషత్ హై స్కూల్లో చదివింది. పదో తరగతిలో 600 మార్కులకు గాను 535 మార్కులు సాధించింది. పేద కుటుంబంలో పుట్టినా ప్రభుత్వ పాఠశాలలో చదివిన తనీమ్ ఆలియా రాష్ట్ర స్దాయిలో ర్యాంకు సాధించడం పట్ల కుటుంబీకులు , స్దానికులు సంతోషం వ్యక్తం చేశారు. నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి తనీమ్ ఆలియాకు చదవులకు అన్ని రకాలుగా సహాయం అందిస్తానన్నారు. తనీమ్ ఆలియాను ఫోన్ చేసి అభినందించారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు





**కాటారం,మే 21 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు బుధవారం రోజున పలు కార్యక్రమాల్లో పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు.మంథని నియోజక వర్గంలోని వివిధ గ్రామాల ప్రజలు మంత్రి శ్రీధర్ బాబు ను కలిసి పలు సమస్యలను మంత్రి దృష్టికితీసుకువచ్చారు. అనంతరం కాటారంలో మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్ జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశాడు.కాటారం గ్రామంలోనాయిని వారి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశాడు.గారెపల్లి లోని అయ్యప్ప ఫంక్షన్ హాల్ లో జరిగిన దన్వాడ గ్రామానికి చెందిన తోట సదానందం కూతురు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మంథని నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీమల సందీప్ వాళ్ళ బాబాయి చీమల రమేష్ గత కొద్ది రోజుల క్రితం గుండె పోటుతో మరణించగా వారి దశ దిన కర్మలో పాల్గొని రమేష్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.ఈ కార్య క్రమంలో కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య,మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు జాడి మహేశ్వరి,మంథని నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీమల సందీప్,కాటారం మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీటూరి మహేష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించండి

◆ తల్లిదండ్రులను వేడుకున్న సామాజిక వేత్త◆ బాలల హక్కులప్రజావేదిక రాష్ట్రఅధ్యక్షుడు సామాజికవేత్త, వలస సుభాష్ చంద్రబోస్



**జనగామ నవభూమి ప్రతినిది మే 21 :**ప్రభుత్వ పాఠశాలల్లో అభ్యసించేందుకు పిల్లలను వారివారి తల్లిదండ్రులు తప్పని సరిగా చేర్పించాలని బాలల హక్కుల ప్రజావేదిక రాష్ట్రఅధ్యక్షులు సామాజికవేత్త వలససుభాష్ చంద్రబోస్ తెలిపారు.ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ,పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా వసతి గృహాలు ఉన్నాయని విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులు కోరారు గ్రామీణ స్థాయిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం కోసం అందరూకృషిచేయాలనివిద్యార్థులను చేర్పించాలని వేడుకున్నారు.బాలలహక్కుల కోసం బాలకార్మిక నిర్మూలకోసం బాల్య వివాహాల నిర్మాణం కోసం గత రెండు దశాబ్దాలుగా మన బాలల హక్కుల ప్రజా వేదిక కృషి చేస్తున్నట్టు తెలిపారు తల్లి దండ్రులను వేడుకుంటున్నామని, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ఉంటుందని ప్రభుత్వ ఉపాధ్యాయులు నిరంతరంగా పేద బడుగు బలహీన వర్గాల కోసం ఉపాధ్యాయులు ఎంతగానో కృషి చేస్తున్నట్టు తెలిపారు ప్రైవేట్ పాఠశాలలో ఫీజులమోత తప్పా ఏమిఉండదని తల్లి దండ్రులు గుర్తుంచుకోవాలని కోరారు అందుకే విద్యార్థులను ప్రభుత్వ పాఠశాల చేర్పిస్తే క్రమశిక్షణ క్రీడలు సాంస్కృతి కార్య క్రమాలు విద్యార్థులకు సృజనాత్మ శక్తి పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నట్టు తెలిపారు ఈరాష్ట్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నామని రాష్ట్రంలోఉన్నప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను బలోపేత కోసం కృషి చేయాలన్నారు.గ్రామాల్లోఉన్నమహిళా సంఘాలు యువజన సంఘాలు స్వచ్ఛంద సంస్థ కార్యకర్తలు మేధావులు తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులనుచేర్పించి నందుకు కృషి చేయాలని బాలల హక్కుల ప్రజావేదిక రాష్ట్ర అధ్యక్షుడు సామాజికవేత్త వలస సుభాష్ చంద్రబోస్ కోరుతున్నారు. ఈకార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిడిశెట్టి రాజు తూటు సంపత్ రెడ్డి గంగాధర రమేష్ పి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ విగ్రహానికి
# పూల మాలలతో ఘన నివాలర్పించిన ఝాన్సీరెడ్డి

◆ పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి



**పాలకుర్తి నవభూమి మే 21 :**జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో భారత మాజీ ప్రధాని, యువ భారత్ శిల్పి శ్రీ రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని,పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డిరాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాజీవ్ గాంధీ గారి సేవలను స్మరించుకుంటూ, దేశ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకుంటూ ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.రాజీవ్ గాంధీ భారతదేశానికి నూతన దిశను చూపిన మహానాయకుడు.21వ శతాబ్దం భారతానికి తగిన సాంకేతికత,ఐటీ విప్లవం, యువతలో నూతన ఆశలు నూరిపోసిన వ్యక్తి.గ్రామీణ అభివృద్ధి, విద్య, ఆరోగ్యం రంగాల్లో దూరదృష్టితో అమలు చేసిన పథకాలు ఇవాళా కూడా దేశానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి.ప్రజాస్వామ్యాన్ని గౌరవించిన రాజీవ్ గాంధీ, గ్రామ పంచాయతీ వ్యవస్థను బలపరిచారు.రాజీవ్ గాంధీ చూపిన మార్గాన్ని అనుసరిస్తూ, కాంగ్రెస్ పార్టీ తన కలలను సాకారం చేయడంలో ముందుండి నడుస్తోంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి,కొడకండ్ల మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు,మండల ప్రధాన కార్యదర్శి భైరు భార్గవ్,పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, మాజీ జెడ్పి కో ఆప్షన్ మెంబెర్ మహమ్మద్ మధార్,ఎస్సి సెల్ అధ్యక్షులు గాదేపాక భాస్కర్,ఎస్టీ సెల్ అధ్యక్షులు లావుడియా భాస్కర్ నాయక్,పట్టణ అధ్యక్షులు కమ్మగాని నాగన్న, పన్నీరు వెంకన్న,ఏలూరి యాకన్న,బొమ్మగాని భాస్కర్,మండల యూత్ అధ్యక్షులు మాదాసు హరీష్, పెనుగొండ రమేష్,ఎడవెల్లి సోంమల్లయ్య,నలమాస రమేష్,బానోత్ రమేష్,ఓబీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి గణేష్,ఐలమ్మ మార్కెట్ డైరెక్టర్ పసులాది చిన్న యాకన్న,మైనార్టీ నాయకులు ఎండీ సలీమ్,నారగొని ఎల్లయ్య,గడ్డం బాబు,గోళ్ళూరి సురేష్ తదితర మండల నాయకులు, గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలతో ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలి


జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిది మే 21 :**ప్రభుత్వఆసుపత్రిలో మెరుగైనవైద్యసేవలు అందించి ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.బుధవారం జిల్లాకేంద్రంలోనిప్రభుత్వజనరల్ ఆసుపత్రిని కలెక్టర్ సందర్శించి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈసందర్భంగా ఆసుపత్రిలోని పలు విభాగాలను కలియ తిరుగుతూ ఒక్కో విభాగం పనితీరును పరిశీలించి, వైద్యులకు తగిన సూచనలు చేశారు. వైద్యులు, సిబ్బంది విధులకు సమయానికి రావాలని ఆదేశించారు. రోగులకు నిత్యం అందుబాటులో ఉండాలని వివిధ రోగాలతో ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యులు, సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రి లోపల, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు.దవాఖానాలో చికిత్స పొందుతున్న రోగులను ఆప్యాయంగా పలకరిస్తూ, వసతులు ఎలా ఉన్నాయని అడిగితెలుసుకున్నారు.వైద్యం సమయానికి అందిస్తున్నారా?లేదా?వైద్యులు ఎలా చూస్తున్నారు? వైద్య చికిత్సలు మంచిగా అందుతున్నాయా?ఔషధాలన్నీ ఆస్పత్రిలోనే ఇస్తున్నారా?అని ఆరా తీశారు. ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి డబ్బులు వృథా చేసుకోకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో కల్పిస్తోన్న అన్నిసౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.అలాగే సీటీ స్కాన్ సేవలను త్వరగా అందుబాటులోకి తీసుకు రావాలని, లాప్రోస్కోపీ సేవలు, డెంటల్ సేవల్లో భాగంగా రూట్ కెనాల్ సేవలను మరింతగా పెంచాలన్నారు. ఆసుపత్రిలో పలు విభాగాల్లోని ఏసీలను పునరుద్ధ రించాలని, పూర్తిగా పనికిరాకుండా ఉంటే కొత్తవిఅమర్చాలనిఆదేశించారు.యూడీఐడీ కేటాయింపు కోసం దివ్యాంగులను ఎక్కువ సేపు వరకు వేచిఉండేలా చేయకుండావెంట వెంటనే వారిని పరీక్షించాలన్నారు.ఆసుపత్రిలో రోగులకు ఇబ్బందులు కలగ కుండా ఏర్పాటు చేసిన లిఫ్ట్ ని తనిఖీ చేసి, సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే విధంగా ఎంసీహెచ్లో కూడా లిఫ్ట్ ఏర్పాటు చేయాలని సూచించారు.అనంతరం కలెక్టర్ హెచ్ఓడీ , వైద్యులతో సమావేశమయ్యారు. ఆస్పత్రిలో సమస్యల గురించి వైద్యులతో చర్చించారు. ఆస్పత్రిలో వైద్య పరికరాల కొరత లేకుండా ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలని, ఆస్పత్రికివచ్చే రోగులకుఎలాంటి అసౌకర్యం కలగకుండా వైద్యచికిత్సలతో పాటు మౌలిక వసతులను కూడా మెరుగుపరచాలని సూచించారు. అనంతరం నూతనంగా నిర్మిస్తోన్న వైద్య కళాశాలను సందర్శించి, పర్యవేక్షించారు. మెడికల్ కళాశాల నిర్మాణ పనులను, విద్యార్థుల వసతిగృహం నిర్మాణంపై వివరాలను అడిగి తెలుసు కున్నారు. పారిశుద్ధ్యం కోసం వేసే పైప్ లైన్స్, ప్రహరీ గోడ, మూత్రశాలలు, మరుగుదొడ్లు, తదితరాల వంటి వాటిపై ఇంజనీరింగ్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈతనిఖీలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ గోపాల్ రావు, డీఆర్డీఏ వసంత, ఇతర సంబంధిత అధికారులు వైద్యులు, నర్సులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి మండలంలోని పలు బాధిత కుటుంబాలకు ఝాన్సీరెడ్డి పరామర్శ

**పాలకుర్తి నవభూమి మే 21 :**జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని బొమ్మెర, పాలకుర్తి, ఈరవెన్ను, మల్లంపల్లి, చెన్నూరు, లక్ష్మీ నారాయణపురం, గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సి రెడ్డి బుధవారం పరామర్శించి బాధిత కుటుంబ సభ్యులకు ప్రగడసానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ,మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి,రవీందర్ రావు, మాజీ జెడ్పి కో ఆప్షన్ మెంబెర్ మహ్మద్ మధార్,మండల యూత్ అధ్యక్షులు మాదాసు హరీష్, పాలకుర్తి మండల సీనియర్ నాయకులు ఏలూరి యాకన్న,మాజీ ఎంపీపీ కారుపోతుల శ్రీనివాస్,బాధిత కుటుంబ సభ్యులు, యువజన నాయకులు, సోషల్ మీడియా నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.



## హాలియా మున్సిపాలిటీకి స్పెషల్ ఆఫీసర్‌గా మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ యూసుఫ్



**మిర్యాలగూడ నవభూమి మే 21:-** నల్లగొండ జిల్లా హాలియా మున్సిపాలిటీకి స్పెషల్ ఆఫీసర్ గా మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ ను నియమిస్తూ రాష్ట్ర మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ టికె.శ్రీదేవి ఈ నెల 20న ఆదేశాలు జారీ చేశారు. మున్సిపల్ ఎన్నికలు - 2025కు సిద్ధమయ్యేందుకు రాష్ట్రంలోని 30 మున్సిపాలిటీల్లో వార్డుల పునర్విభజన, గ్రామాల విలీనం ప్రక్రియను చేపట్టేందుకు స్పెషల్ ఆఫీసర్ లను నియమించారు. స్పెషల్ ఆఫీసర్లుగా కొన్ని మున్సిపాలిటీలకు వేరే మున్సిపాలిటీల కమిషనర్లు, జాయింట్ డైరెక్టర్లు, అసిస్టెంట్ డైరెక్టర్లు, డిప్యూటీ డైరెక్టర్లు, మెప్మా అధికారులను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించారు. నియమింపబడ్డ స్పెషల్ ఆఫీసర్లు వెంటనే వార్డుల పునర్విభజన ప్రాథమిక సమాచారం సేకరించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. జనవరి 30, 2021లో శాఖ జారీ చేసిన జిఓ ప్రకారం కార్యాచరణ చేపట్టాలని పేర్కొన్నారు. నల్లగొండ జిల్లాలో హాలియా మున్సిపాలిటీ ఉండటం ప్రత్యేకం.

## కురిసిన భారీ వర్షం తడిసిన వరి ధాన్యం

**అకాల వర్షాలతో రైతన్నలకు తీవ్ర నష్టం**




**కాటారం,మే 21 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలంలో బుధవారం సాయంత్రం కురిసిన అకాల వర్షాలకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆర బోసిన ధాన్యం తడిసి పోయింది.కళ్ళాలలో ఆరబోసిన మిర్చి తడిసి,మిర్చి రైతులకు కూడా తీవ్ర నష్టం వాటిల్లిందని అటు ధాన్యం రైతులు ఇటు మిర్చి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నెలలు గడిచినా కాంటాల పెట్టడం లేదని,రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో వరి ధాన్యం నేల పాలు అయిందని రైతన్నలు కన్నీరు మున్నీరు అవుతున్నారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వరి కుప్పల పై కనీసం కవర్ వేసుకునే అవకాశం లేకుండా,ఈదురు గాలులు వ్యాపించడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇంకా నాలుగు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెప్తున్నప్పటికి,వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కుప్పలు కుప్పలుగా ఉన్నాయని,తొందర గా కాంటాలు పెట్టి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుండి తరలించాలని రైతులు కోరుతున్నారు.కొన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు ధాన్యం ఆరిన కూడా కాంటాలు పెట్టడం లేదని,చుట్టాలకు, స్నేహితులకు కాంటాలు పెడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.సంబంధిత అధికారులు చొరవ తీసుకుని అందరి రైతుల ధాన్యం కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## అంధకారంలో.. రాదరపువాడ



**మహాముత్తారం మే21 నవభూమి:** మహాముత్తారం గ్రామపంచాయతీ పరిధిలోని రాధారపు వాడలో పది రోజుల నుండి వీధిలైట్లు రాక అంధకారంలో మగ్గుతున్నట్లు కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్యదర్శికి కరెంటు రావడం లేదని ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. రాత్రిపూట బయటికి వెళ్దామంటే భయం అవుతుందన్నారు. ఇప్పటికైనా మండల ఉన్నతాధికారులు స్పందించి తమ కాలనీ కరెంటు సమస్యను తీర్చాలని కాలనీవాసులు కోరుతున్నారు.


## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**జనగామ నవభూమి ప్రతినిది మే 21:**రఘునాథపల్లి మండలం ఖిలషాపూర్లోని ఏఎస్ఆర్ గార్డెన్స్ లో జరిగిన జఫర్ గూడెం గ్రామ వాస్తవ్యులు కావటి కొమురయ్య యాదవ్ కుమారుడు కాంగ్రెస్ పార్టీ మండల ప్రదాన కార్యదర్శి, పిఎసిఎస్ డైరెక్టర్ కావటి భాస్కర్ యాదవ్ తమ్ముడు వివాహా మహోత్సవానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొనినూతన వధూవరులను ఆశీర్వదించిపుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలోగ్రంథాలయసంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీశ్ చందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాసాన్ పల్లి లింగాజీ, జిల్లా కార్యదర్శి మంద రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి, మాజీ జడ్పీటీసీ బొల్లం అజయ్, మార్కెట్ డైరెక్టర్లు తోటకూర రమేష్,యం.డిభాషుమియా,జిల్లా నాయకులు గొరిగె రవి,నామాల. బుచ్చయ్య, మహ్మద్ యాకుబ్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## మన్సూర్ ఆశయాలను సాధించాలి

**మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి**




**మిర్యాలగూడ నవభూమి మే 21:-** సిపిఎం సీనియర్ నాయకులు, రైతు సంఘం మండల నాయకులు షేక్ మన్సూర్ ఆశయాలను సాధించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. బుధవారం మండలంలోని ఉట్లపల్లి గ్రామంలో షేక్ మన్సూర్ సంతాప సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చివరి శ్వాస వరకు ఎర్రజెండా పట్టుకుని పేద ప్రజల సమస్యల కోసం ఉద్యమాలు చేశారని కొనియాడారు. గ్రామంలో నిత్యం పేదల పక్షాన నిలిచారని చెప్పారు. సిపిఎం పార్టీ నిర్మాణం కోసం ఆయన చేసిన కృషి మరువలేనిది అన్నారు. ఆయన ఆశయాలను సాధించాలని కోరారు. ఆయన చేసిన ఉద్యమాలను స్ఫూర్తిగా చేసుకుని నేటి యువతరం పేదల పక్షాన ఉద్యమాలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికారు మల్లేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్, జిల్లా కమిటీ సభ్యులు పాదూరి శశిధర్ రెడ్డి అయూబ్, మాజీ సర్పంచ్లు నాగుల్ హుస్సేన్, శ్రీనివాస్, నాయకులు మన్మధ రెడ్డి, బొంగరాల హరికుమార్, పోట్ల వెంకటేశ్వర్లు, కొనకంచి శ్రీనివాస్ రావు, సుంకరి రమణ, మాతంగి రవి, గౌస్, ఈరుగు నాగయ్య, అంతయ్య, ఇస్మాయిల్ దుండిగల అంజయ్య పాల్గొన్నారు.



# సాగు నీటి ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలి

**మహబూబ్‌నగ్–నవభూమి:** జిల్లాలో నిర్మాణంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాల భూ సేకరణ, పునరావాస పనులు వేగవంతం చేయాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారి జి.రవినాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం (కలెక్టరేట్)లోని వీసీహాల్‌లో కలెక్టర్ విజయేందిరబోయితో కలిసి పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మిస్తున్న ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్మాణం, భూ సేకరణ, ఆర్‌అండ్‌ఆర్ పనులను, కోయిల్‌సాగర్, మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకాల భూసేకరణపై ఇరిగేషన్, రెవెన్యూ, విద్యుత్, మిషన్ భగీరథ, సర్వేల్యాండ్ రికార్డ్స్ శాఖల అధికారులతో సమీక్షించారు. నిర్వాసిత కుటుంబాలకు పునరావాసం, కల్పిస్తున్న సౌకర్యాలు వసతులకు సంబంధించిన వివరాలు సేకరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మోహన్‌రావు, సాగునీటి పారుదలశాఖ చీఫ్ ఇంజినీర్ రమణారెడ్డి, ఎస్‌ఈ చక్రధరం, ఆర్డీవో నవీన్, సర్వే ఏడీ కిషన్‌రావు, మి షన్ భగీరథ(ఇంట్రా) ఈఈ పుల్లారెడ్డి పాల్గొన్నారు.

## రహదారి ప్రమాదంలో వ్యక్తి మృతి., కేసు నమోదు

**జూలూరుపాడు, మే 21 (నవభూమి ప్రతినిధి):** వ్యక్తిగత పని కోసం మండల కేంద్రానికి వచ్చి తిరుగు ప్రయాణంలో జరిగిన ప్రమాదంలో వ్యక్తి మరణించిన సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. స్థానిక పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ మల్లయ్య కథనం ప్రకారం గత రాత్రి సుమారు 11:20 గంటల సమయంలో రామచంద్రపురం గ్రామానికి చెందిన పద్దం చిన్న నరసింహారావు,కల్తీ కార్తిక్ లు వ్యక్తిగత పనుల కొరకు జూలూరుపాడు వచ్చారని, కల్తీ కార్తిక్ వాహనం నడపుతుండగా చిన్న నరసింహారావు వెనకాల కూర్చున్నాడు.పనులు ముగించుకొని తమ యొక్క గ్లామర్ మోటార్ సైకిల్ పై తిరుగు ప్రయాణమయ్యారు. మార్గం మధ్యలో వెంగన్నపాలెం గ్రామ శివారున గల ఆర్కే ఫంక్షన్ హాల్ వద్దకు వచ్చేసరికి అకస్మాత్తుగా గేదెలు అడ్డు రావడంతో వాటిని తగిలి కింద పడిపోయారని క్రింద పడిపోయిన పద్దం నరసింహారావుకు తీవ్ర గాయాలు అక్కడిక్కడే మృతి చెందాడని,ద్విచక్ర వాహనమును అతివేగంగా అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా నడిపి తన భర్త మృతికి కారకుడైన కల్తీ కార్తిక్ పై చట్టపరమైన చర్య తీసుకోవాలని మృతుడి భార్య పద్దం రోజా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## దేశ సమైక్యత సమగ్రతల కోసం బలిదానం చేసిన రాజీవ్ గాంధీ

### రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల





**పాల్వంచ టౌన్ మే 21 నవభూమి ప్రతినిధి:** దేశ సమైక్యత సమగ్రతల కోసం గాంధీ కుటుంబం బలిదానం అయిందని ఇందిరా, రాజీవ్ ల ఆశయాలే దేశానికి శ్రీరామరక్ష అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా పాల్వంచ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం కార్యక్రమాలు నిర్వహించారు. రాజీవ్ కూరగాయల మార్కెట్ లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి కొత్వాల, కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉగ్రవాదాన్ని రూపుమాపాలని కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ప్రపంచంలోనే భారతదేశాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపిన మహోన్నత వ్యక్తి రాహుల్ గాంధీ అని అన్నారు. రాజీవ్ వారసునిగా ఆయన కుమారుడు రాహుల్ గాంధీ ప్రధాని అయ్యేలా కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మండల,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, నూకల రంగారావు, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, లేబర్ సెల్ చైర్మన్ సాధం రామకృష్ణారావు, ఆర్టీసీ డైరెక్టర్ బాదర్ల జోషి, ఐ ఎన్ టి యూస్ నాయకులు ఎస్ ఏ జలీల్ ,కాంగ్రెస్ నాయకులు బద్ది కిషోర్, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి, కాపర్తి వెంకటాచారి, కందుకూరి రాము, ఏడిఈ వై. వెంకటేశ్వర్లు, ఉండేటి శాంత వర్ధన్, పులి సత్యనారాయణ, చింతా నాగరాజు, బానోతు దేవిలాల్, డిష్ నాగేశ్వరరావు, కాపా శ్రీను, ఎస్కే చాంద్ పాషా, వాసు మల్లసుందర్రావు, శనగా రామచందర్, బానోతు బాలాజీ, కొమర్రాజు విజయ్, భార్గవ్, ఎస్కే బాషా, సుమన్, రాంబాబు, యమ్మన మల్లికార్జున్, మస్నా శీను, కట్టా సోమయ్య, లింగ్యా నాయక్, రాములు నాయక్, బాలు నాయక్, కూరగాయల మార్కెట్ సభ్యులు చంద్రశేఖర్, సత్యనారాయణ, శివ, కిరణ్, ఉమా, దుర్గారావు, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## టెండర్లకు దరఖాస్తుల ఆహ్వానం

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్



**జనగామ నవభూమి ప్రతినిది మే21 :** జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ జనరల్‌ఆసుపత్రికి కావలసిన ఏసీల సరఫరా చేసేందుకు గాను ఆసక్తి కలిగిన వారి నుంచి టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ బుధవారం తెలిపారు.ఆసక్తిగల బిడ్డర్లు రూ.2000లతో డీడీ రూపంలో దరఖాస్తులను సమర్పించాలన్నారు.దరఖాస్తులు జనరల్ ఆసుపత్రిలో అందుబాటులో ఉంటాయని ఈనెల 26 నుంచి 31వ తేదీన మధ్యాహ్నం 3 గంటల వరకు దరఖాస్తుల స్వీకారణ కలెక్టరెట్ కార్యాలయంలో ఉంటుందని వెల్లడించారు.జూన్ 3న ఉదయం11గంటలకు కలెక్టరెట్లో ఈదరఖాస్తులను ఓపెన్ చేయడం జరుగు తుందన్నారు.

## బాల్య మిత్రుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందచేత

### 2001 జడ్పీహెచ్‌ఎస్ మిత్రబృందం ఆర్థిక సహాయం





**రాయపర్తి మే 21 (నవభూమి)** మండలంలోని మహబూబ్నగర్ గ్రామానికి చెందిన బీరెల్లి మహేందర్ అకస్మతుగా మరణించగా అతనితో చదువు కున్న 2001 జడ్పిహెచ్ఎస్ రాయపర్తి బాల్య మిత్రులందరూ కలిసి 23000/ఆర్థిక సహాయం అందించారు అదేవిధంగా ఎనగందుల వనజ గతంలో మరణించగా వారి కుటుంబానికి 22000/సహాయాన్ని అందించారు.అదేవిధంగా స్నేహితులందరం మీ కుటుంబాలకు అండగా ఉంటామని,పిల్లల చదువులకు ముమ్మందు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 2001 ఎస్ఎస్సి బ్యాచ్ మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఏటీఎం రిటర్న్ చార్జీల మోత

**నిడమనూరు–నవభూమి :** నిడమనూరు మండల కేంద్రంలోని తపాలా శాఖ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా బ్యాంకు ఖాతాదారుల జేబులకు చిల్లు పడుతున్నది. బ్యాంకుల్లో ఏటీఎం కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న ఖాతాదారులకు తపాలా శాఖ ద్వారా అందాల్సిన ఏటీఎం కార్డులను బట్వాడా చేయడం లేదు. ఏటీఎం కార్డును పొందేందుకు కచ్చితమైన చిరునామా వివరాలను నమోదు చేస్తున్నా.. తపాలా శాఖ పోస్టుమేన్‌లు కార్డులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. కార్డులను ఖాతాదారులకు కాకుండా నేరుగా సంబంధిత బ్యాంకుకు అప్పగించి చేతులు దులుపుకుంటున్నారు. ఈ కారణంగా బ్యాంకు ఖాతాదారులకు ఎదురు చూపులు తప్పకపోగా ఏటీఎం రిటర్న్ చార్జీల పేరుతో బ్యాంకులు నిర్దేశిత రుసుమును వసూలు చేస్తుండటం భారంగా మారింది. ఏటీఎం కార్డు కోసం ఎదురు చూస్తున్న ఖాతాదారులు బ్యాంకులో కార్డులను పొందేందుకు ఏటీఎం రిటర్న్ చార్జీల పేరుతో రూ.118 చెల్లించాల్సి వస్తుండటంతో ఖాతాదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నిడమనూరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఏటీఎం కార్డుల కోసం పలువురు రెండు నెలల కిత్రం ధరఖాస్తు చేసుకున్నారు.ఏటీఎం కార్డులు తపాలా శాఖ ద్వారా నిడమనూరుకు చేరుకున్నా పోస్టుమేన్ సంబంధిత ఖాతాదారులకు బట్వాడా చేయకుండా నేరుగా బ్యాంకుకు కార్డులను అప్పగించారు. దీంతో ఖాతాదారులు కార్డు కోసం ఎదురు చూసి తపాలా శాఖను సంప్రదించగా బట్వాడా చేసినట్లు ఆన్‌లైన్ రికార్డులు చూపుతున్నాయి. బ్యాంకులో ఆరా తీయగా బ్యాంకుకు పోస్టుమేన్ అప్పగించినట్లు తేటతెల్లమైంది. కార్డులు పొందేందుకు బ్యాంకుకు వచ్చిన వినియోగదారులు కార్డులు పొందాలంటే ఏటీఎం రిటర్న్ చార్జీలు చెల్లించడం అనివార్యమంటూ బ్యాంకు అధికారులు పేర్కొనడంతో ఖాతాదారులు లబోదిబోమంటున్నారు. చేసేది లేక రిటర్న్ చార్జీలు చెల్లించి కార్డులు తీసుకుంటున్నారు. బ్యాంకుల ద్వారా వచ్చిన



ఉత్తరాలు, పార్సిళ్లు సంబంధిత చిరునామాలో బట్వాడా చేయకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న పోస్టల్ సిబ్బంది పని తీరు పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయమై సబ్ పోస్టుమాస్టర్ ఎం.మహేశ్‌కుమార్ వివరణనిస్తూ విచారణ చేపడుతామని తెలిపారు. ఎస్‌బీఐ ఏటీఎం కార్డుల చిరునామాలు సరిగా లేకపోయిన సందర్భంలో మాత్రమే బ్యాంకుకు అప్పగిస్తామని, చిరునామా సక్రమంగా ఉన్నా బట్వాడా చేయకపోయినట్లయితే విచారణ చేసి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.పోస్ట్‌మేన్ నిర్లక్ష్యంతో ఇబ్బంది పడ్డా పోస్ట్‌మేన్ నిర్లక్ష్యంతో చాలా ఇబ్బందులు పడ్డా. ఏటీఎం కార్డు కోసం నెలన్నర రోజులుగా ఎదురు చూశా. చివరకు బ్యాంకుకు వెళ్లి ఆరా తీయగా తపాలా శాఖ కార్యాలయంలో తెలుసుకోమన్నారు. అక్కడికి వెళ్తే కార్డు బ్యాంకులో బట్వాడా చేసినట్లు రికార్డుల్లో ఉంది. ఏటీఎం కార్డు పొందాలంటే ఏటీఎం రిటర్న్ చార్జి రూ.118 చెల్లించాలని బ్యాంకు అధికారులు చెప్పారు. చేసేదేమీ లేక రుసుము చెల్లించి కార్డు తీసుకున్నా. ఇంకా చాలా మందివి కార్డులు బ్యాంకులో ఉన్నాయి.

# బియ్యం పంపిణీపై రేషన్ కార్డుదారుల ఆందోళన

**మహబూబ్‌నగర్–నవభూమి :** రేషన్ కార్డుదారులకు కేంద్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. రాబోయే మూడు నెలలకు సంబంధించిన బియ్యం కోటా ఒకే నెలలోనే పంపిణీ చేయనున్నారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని కేంద్రం నుంచి ఆదేశాలు కూడా వచ్చాయి. ఇప్పటికే మే సరుకుల పంపిణీ ప్రక్రియ ముగిసింది. ఇక జూన్, జులై, ఆగస్టుకు సంబంధించిన కోటా కూడా ఈ నెలలోనే ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఏదైనా పరిస్థితుల్లో పాకిస్తాన్‌తో యుద్ధం వస్తే ప్రజలకు ఇబ్బంది కావొద్దనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తున్నది.పంపిణీ సక్రమంగా సాగేనా..?మూడు నెలలకు సంబంధించిన బియ్యం కోటా లబ్ధిదారులకు ఒకేసారి ఇవ్వాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. అయితే క్షేత్రస్థాయిలో కార్డుదారులకు దీనిపై పెద్దగా అవగాహన లేదు. దీంతో అసలు బియ్యం పంపిణీ చేస్తారా..? మాయం చేస్తారా..? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయంపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తేనే ఫలితం దక్కుతుంది. అప్పుడే అర్హుల చెంతకు బియ్యం చేరే అవకాశం ఉన్నది. ఈ విషయమై పాలమూరు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ కమిషనర్ నుంచి మౌఖికంగా ఆదేశాలు వచ్చాయని, అధికారిక ఉత్తర్వులు, మార్గదర్శకాలు అందాల్సి ఉన్నదని చెప్పారు.రేషన్ కార్డులు, యూనిట్లు ఇలా..పాలమూరు జిల్లాలో మొత్తం 2,44,541 రేషన్ కార్డులు ఉన్నాయి. వీటిలో ఏఎఫ్‌ఎస్‌సీ కార్డులు 19,029, ఎఫ్‌ఎస్‌సీ కార్డులు 2,25,312, ఏఏపీ కార్డులు 200 ఉన్నాయి. వీటి పరిధిలో ఏఎఫ్‌ఎస్‌సీ కార్డుల్లో 54,245 యూనిట్లు (కుటుంబ సభ్యులు) ఉండగా.. ఎఫ్‌ఎస్‌సీ కార్డుల్లో 7,63,513 యూనిట్లు, ఏఏపీ కార్డుల్లో 246 యూనిట్లు ఉన్నాయి. ఈ లెక్కన మొత్తం 8,18,004 యూనిట్లు ఉన్నాయి.బియ్యం కోటా ఏఎఫ్‌ఎస్‌సీ కార్డులకు 6,66,015 కిలోలు, ఎఫ్‌ఎస్‌సీ కార్డులకు 45,81,078 కిలోలు, ఏఏపీ కార్డులకు 2 వేల కిలోలు.. మొత్తం రేషన్ కార్డులకు మే నెలకుగానూ 52,49,093 కిలోలు బియ్యం కోటా విడుదలైంది. అలాగే నాగర్‌కర్నూల్ జిల్లాలో మొత్తం 558 రేషన్ దుకాణాలు ఉండగా.. 2,43,213 రేషన్ కార్డులు ఉండగా.. సభ్యులు 7,40,610 ఉన్నారు. వీరికి మే నెలలో 5,110.250 మెట్రిక్ టన్నులు పంపిణీ చేశారు. అలాగే జోగుళాంబ గద్వాల జిల్లాలో మొత్తం 335 రేషన్ దుకాణాలు ఉండగా.. 1,57,434 కార్డుదారులు ఉన్నారు. వనపర్తి జిల్లాలో 325 దుకాణాలు ఉండగా.. కార్డుదారులు 1.53 లక్షల మంది కార్డుదారులు ఉండగా.. మొత్తం సభ్యులు 5 లక్షల మంది ఉన్నారు.15 వేల మెట్రిక్ టన్నులు అవసరంమహబూబ్‌నగర్ జిల్లా



వ్యాప్తంగా 506 రేషన్ దుకాణాలు ఉన్నాయి. కార్డుదారులు 2,44,541 మంది ఉండగా సభ్యులు 8,18,004 మంది ఉన్నారు. వీరికి ప్రతి నెలా 5 వేల మెట్రిక్ టన్నుల బియ్యం కోటా విడుదలవుతున్నది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి సన్నబియ్యం అందిస్తున్నారు. మే నెల కోటా సైతం పూర్తయ్యింది. వచ్చే మూడు నెలలకు సంబంధించిన బియ్యం కోటా విడుదల చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఎఫ్‌సీఐలో నిల్వలను పరిశీ లిస్తున్నారు. మూడు నెలలకు 15 వేల మెట్రిక్ టన్నులకుపైగా మహబూబ్‌నగర్ జిల్లాఅవసరమని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందుకు తగ్గట్లుగా స్టాక్ పంపించేందుకు చర్యలు చేపట్టారు.పెద్ద మొత్తంలో స్టాక్ నిల్వ కష్టమే..ఉమ్మడి పాలమూరు జిల్లాలోని చాలా రేషన్ దుకాణాల్లో చిన్నగా.. ఇరుకుగా ఉన్నాయి. అయితే కేంద్ర ప్రభుత్వం ఒకేసారి మూడు నెలల బియ్యం కోటా ఇవ్వనుండడంతో స్టాక్‌ను నిల్వ ఉంచడం కష్టమే అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి దుకాణాల కోసం అధికారులు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లను డీలర్లు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. అయితే రేషన్ దుకాణాలకు అందించేందుకు బియ్యం అందుబాటులో లేకున్నా.. పక్క జిల్లాల నుంచి తెప్పించేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## సాగర్ రోడ్ ఫుట్ పాత్లపై డబ్బాలు,

# తోపుడు బళ్లు తొలగింపునకు పోలీసుల శ్రీకారం

◆ చిరువ్యాపారులకు దుఃఖం... ప్రజల హర్షం







**మిర్యాలగూడ నవభూమి, మే 21:–** మిర్యాలగూడ పట్టణంలో ఏళ్ల తరబడి ఉన్న ట్రాఫిక్ ఇక్కట్లను తొలగించేందుకు ఉన్నతాధికారుల ఆదేశాలతో పోలీసులు ప్రధాన సాగర్ రోడ్డు ఫుట్ పాతులపై ఉన్న తోపుడు బండ్లు, డబ్బాలను తొలగింపుకు బుధవారం సిద్ధమయ్యారు. రోడ్డు విశాలంగా మారి ట్రాఫిక్ సమస్యలు లేకుండా ఉండటంతో పట్టణ ప్రజల నుండి హర్షం వ్యక్తమవుతుండగా ఏళ్ల తరబడి చిరు వ్యాపారాలని నమ్ముకుని బ్రతుకులు ఎలా తీస్తున్నామని, ఇప్పుడు తొలగిస్తే మాకేటి దిక్కంటూ చిరు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిర్యాలగూడ పట్టణంలో బుధవారం టూ టౌన్ ఇన్స్పెక్టర్ సోమనరసయ్య, ఎస్ఐలు రాంబాబు, నాగేంద్ర, ట్రాఫిక్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది సాగర్ రోడ్డులోని ఫుడ్ పాత్ లపై ఏర్పాటు చేసిన తోపుడు బండ్లు, బడ్డీ కొట్లను తొలగించి వెనకకు జరిపించారు. ఈ సందర్భంగా చిరు వ్యాపారులకు పోలీసులకు మధ్య వాగ్వివాదం జరిగింది. 30 సంవత్సరాలుగా రోడ్ల పైన చిరు వ్యాపారాలు చేసుకుని తమ కుటుంబాలను పోషించుకుంటున్నామని, ఇప్పుడు వ్యాపారాలను తొలగిస్తే తమ జీవనోపాధి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడికి చేరుకున్న మాజీ కౌన్సిలర్లు ఎండీ.జానీ, ఆలగడప గిరిధర్ లు ట్రాఫిక్కు ఇబ్బందులు లేకుండా తోపుడుబండ్లను ఫుట్ పాత్ కిందికి జరిపి పెట్టుకుంటారని, కొంత సమయం ఇచ్చి వెసులుబాటు కల్పించాలంటూ అధికారులను కోరారు. కాగా ట్రాఫిక్ సమస్యలను తొలగించేందుకు అధికారులు, ఎమ్మెల్యే సహకారంతో ఫ్లైఓవర్ కింద అన్ని సౌకర్యాలతో వ్యాపార సముదాయాలు నిర్మిస్తున్నామని, పరిస్థితి అర్థం చేసుకొని అందరూ అక్కడికి తరలి వెళ్లాలని పోలీసులు కోరారు. కాగా ఎన్నో ఏళ్లుగా ఉన్న ట్రాఫిక్ సమస్యలు తొలగి రోడ్లు విశాలంగా మారడంతో పట్టణ ప్రజలు పోలీస్ చర్యలను హర్షిస్తున్నారు. మరో పక్క ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా తమ షాపులకు అడ్డుగా తోపుడు బండ్లు, డబ్బా కోట్లతో ఆక్రమించడం వలన తమ వ్యాపారాలకు అడ్డంకిగా మారిందని దుకాణదారులు ఆర్టీసీ, పోలీస్ అధికారులకు ఫిర్యాదులు చేయటంతో వారు అక్కడికి చేరుకొని వాటిని తొలగించారు. ఈ సందర్భంగా కొందరు ఆర్టీసీ అధికారులు, సిబ్బందితో వాగ్వి వాదానికి దిగారు. ఆర్టీసీ బస్టాండ్ ప్రైవేట్ వ్యక్తులు ఎలాంటి దుకాణాలు ఏర్పాటు చేయరాదు అంటూ ఆర్టీసీ అధికారులు స్పష్టం చేశారు. కాగా ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం వైఖరి వల్లనే ఆక్రమణలు పెరిగాయని పట్టణ ప్రజలు అంటూన్నారు.

## కాటారంలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు


### రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన మంత్రి శ్రీధర్ బాబు



**కాటారం,మే 21 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో బుధవారం రోజున మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వర్ధంతిని పురస్కరించుకుని రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ భారతదేశ అభివృద్ధికి మార్గదర్శకుడి గా నిలిచారన్నారు.సాంకేతిక రంగంలో రివాల్యూషన్ తెచ్చిన నేతగా ఆయనను గుర్తు చేశారు.రాజీవ్ గాంధీ ఆశయాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్ఫూర్తిగా తీసుకుని పేదల అభ్యున్నతికి,మహిళా శక్తీకరణకు,యువత ఉజ్వల భవిష్యత్తుకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు.అనంతరం స్థానిక నాయకులు,కార్యకర్తలు కూడా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ కార్య క్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య,మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు జాడి మహేశ్వరి,భూపెల్లి రాజు, కుంభం రమేష్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు మాజీమంత్రి ఎర్రబెల్లి ఆశీర్వదం

### బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**పాలకుర్తి నవభూమి మే 21:** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గాదెపాక శ్రీనివాస్ కూతురు గాదెపాక వైష్ణవి–అశోక్ గార్ల వివాహం పాలకుర్తి రెడ్డి గార్డెన్లో జరగగా, బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అట్టి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పసునూరి నవీన్ కుమార్ బీఆర్ఎస్ పార్టీ పాలకుర్తి మండల అధ్యక్షులు,పల్ల సుందర్ రాంరెడ్డి బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,పుస్కూరి శ్రీనివాస్ రావుమాజీ జడ్పిటిసి పాలకుర్తినల్ల నాగిరెడ్డిపాలకుర్తి మాజీ ఎంపీపీ,బొబ్బల అశోక్ రెడ్డి ఎఫ్ఏసీఎస్ చైర్మన్ పాలకుర్తి,మాచర్ల ఎల్లయ్యబీఆర్ఎస్ పార్టీ పాలకుర్తి మండల ప్రధాన కార్యదర్శి,పాలకుర్తి మండల బీఆర్ఎస్ పార్టీ పార్టీ ముఖ్య నాయకులు.పాలకుర్తి ,గ్రామ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు యూత్, సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రానున్న భారీవర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిది మే 21 ::** రానున్న రెండు రోజుల్లో జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిందని ఈ నే వ ధ్యం లో అ ధి కా ర ు ల ు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ బుధవారం ఆదేశించారుఈనేపథ్యంలో జిల్లాలోని ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని చెరువులు కాలువల వద్ద జాగ్రత్తగా ఉండాలని వర్షం కురుస్తున్న సమయంలో చెట్ల కింద ఉండరాదన్నారు.గ్రామస్థాయి నుండి జిల్లాస్థాయి వరకు అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని ఏమైనఇబ్బందులు ఎదురయితే దృష్టికి వస్తే వెంటనే స్పందించాలన్నారు ధాన్యం కుప్పలు తడవకుండా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు వెంటనే తగుచర్యలు తీసుకోవాలన్నారు.

## 26 నుండి లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ ప్రారంభం

### స్థానిక సీజేఐటిలో శిక్షణకు ఒరిజినల్ సర్టిఫికెట్లు తప్పనిసరి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిది మే 21:** ఈనెల 26నుంచి లైసెన్స్ సర్వేయర్ల శిక్షణప్రారంభ మవుతాయని,స్థానిక సీజేఐటిలో ఒరిజినల్ సర్టిఫికెట్లు తప్పనిసరని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మే షన్ అండ్ మేనేజ్మెంట్ (తాలిమ్) నుండి లైసెన్సుర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థులు జిల్లానుండి మొత్తం 225 మంది దరఖాస్తుచేసుకున్నారని కలెక్టర్ బుధవారం తెలిపారు మొత్తం 50 పని దినాల శిక్షణలో భాగంగా ఈనెల 26వ తేదీ నుండి ఉదయం 8గంటలకు స్థానిక సీజేఐటి కాలేజ్లో శిక్షణ ప్రారంభం అవుతుందన్నారు.అభ్యర్థులు ఈశిక్షణకి ఒరిజినల్ డాక్యూమెంట్ లతో హాజరు కావాలని లేని యెడల వారు కట్టిన ఫీజు వ్యర్థం అవుతుందన్నారు.